వ్యత్యాసాలు:

# అ-ఆ

రచన:

•• చామర్తి శ్యామలరావు ••

అరకప్పు టీ త్రాగి ఒక్క సిగరెట్ ముట్టించి ఆ హోటేలు లాడ్జిలో చెక్కలగదిలో పడక కుర్చీలో నడుంవాల్చేటప్పటికి పుట్టిందిబుద్ధి సిగరెట్ పొగ సున్నాలు సున్నాలుగా వచ్చేలాగ వదులుదాము అని. అయితే అది రావద్దూ. ఎంత జాగ్రత్తగావదిలినా అవి యే యితర ఆకారాల్లోనో ఎగురుతూవచ్చాయికాని, సరిగ్గా సున్నాలుగా ఛస్తే రాలేదు. అల్లా ఎగిరిన ఆకారాల్లో మొదటిది 'అ' ని అనుసరిస్తోంది. రెండోసారి యింకా జాగ్రత్తగా ప్రయత్నించానేమో, చదవేస్తే వున్నమతి కాస్తా మండిపోయినట్టు, ఆపొగ యింకా మెలికలు తిరిగి 'ఆ' ని అనుకరించింది. యీ రెండక్షరాలూ వరసని కనపడేసరికి నా ఆలోచన సిగరెట్ పొగ సున్నాల మీదనించి చిన్నప్పుడు వరవడిదిద్దుకున్న (అ-ఆ) ల మీదికిదూకింది.

ఈ 'అఆ' లు రెండూ ప్రమాదవశాత్తూ పక్కపక్కనిచేరేయే. కాని యేవిషయంలో చూసినా యివి రెండూ ఏకీభవించి ఒక్కమాటగా వున్నట్టు లేదు. వీటిపని యింతేనా ఎప్పుడైనా ఎక్కడైనా కలిసేయోగ్యతకాని, పోనీ విడిపోయి దేని మర్యాద అది కాపాడుకొనే యోగ్యతకాని వస్తుందా అని యేమేమో వూహిస్తూన్న నా వూహాచక్రాన్ని


ఇళ్లన్నీ కేవలం

టి. టి. ఇంగువమయం

సైన్సుపికె

టి. టి.

మన్నికి యింగువ


ప్రక్కగదిలోంచి వినపడ్డ ఆవొక్క "ఒహోహో!" అనేమాట అటువైపు లాగేసింది. జాగ్రత్తగా తరువాత ఏంమాట వినపడుతుందా అని నిరీక్షించాను.

"ఏమిటోయ్అది. అంత ఆశ్చర్యపడుతున్నావ్" అంటున్నాడు యింకోవ్యక్తి.

వాళ్ళపేర్లు నాకు తెలియక వాళ్ళ సంభాషణ కూడా 'అఆ' ల ధోరణిలోనే వుండేలాగ కనిపించి ఒకతనికి 'అ' అని రెండో అతనికి 'ఆ' అని నామకరణమహోత్సవంచేసిపారేసి సంభాషణ చివరంటా అవగాహన చేసుకున్నా.

*

అ:—ఏమిటోయ్ పిలిస్తే పలక్కుండా కూడా ఆశ్చర్యంగా రెప్పెయ్యకుండా చూస్తున్నావ్.

ఆ:—ఇంకా యేమిటంటావేమిటి — చూడు ఆ కిటికీలోంచి క్రింద ఆ పక్కింటిదొడ్లో మల్లె పందిరిదగ్గిర.

అ:—ఏమీ కనిపించటంలేదే—

ఆ:—నీకు కనిపించదులే. హుఁ — ఆ వరసని యౌవనంతో పిటపిటలాడుతూ చెయ్యి పైకెత్తి ఆ మల్లెపూవులు పుణుకుతూ అపర రతీదేవిలావున్న ఆఅమ్మాయి నీదృష్టి నాకర్షించలేదంటే........

అ:—అదా! యివన్నీ వుద్యోగాన్వేషణకోసం తంటాలుపడి వూరూరా తిరిగేమనకా?

ఆ:— వెధవ వుద్యోగం దొరుకుతేదొరుకుతుంది, లేకపోతేలేదు. పోదూ—

అ:—అంతే?

ఆ:—కాకపోతే ... కొంచెంసేపు మాట్లా... డించకు.

అ:—మరి బ్రతుకు తెరువు యెల్లాగ?

ఆ:—బ్రతుకు తెరువా—సంపాయించి కూడా పట్టుకుపోతామా ? బ్రతికినన్నాళ్లూ హాయిగా మూడు పువ్వులూ ఆరుకాయలలా బ్రతకాలి— ఆతర్వాత...ఫినిష్! అలా వుండాలి.

అ:—ప్రస్తుతం మాటచెప్పు. పట్టుకొచ్చిన డబ్బయిపోతే?

ఆ:—పోనీయ్. నీకేం ఫరవాలేదుకదా. యిప్పటిదాకా ఖర్చంతా నామీదే నడుస్తోందిగా.

అ:—అందుకుకాదు. పోనీ నిన్న నేవెళ్లి కనుక్కున్న ఆకంపెనీలో చేరితేనేం?

ఆ:—నువ్వు జేరు అబాడఖాపని నావల్లకాదు...

అ:—సెహబాస్. గొడవ వదిలిపోయింది. ఊఁ. అమ్మాయిని చూట్టం అయిపోయిందా.

ఆ:—ఏం?

అ:—వాళ్లవాళ్లెవరైనా చూస్తే దెబ్బలాటకి రాగల్రు.

ఆ:—యిలాంటి తాటాకు చప్పుళ్లకి భయపడే ఘటం కాదిది. ఆ అమ్మాయికూడా చూస్తుండగా మనంచూస్తే తప్పేముంది.

అ:—అదోటా? గ్రంథం ముదురుతోందన్న మాట. ఎక్కడ కెడితే అక్కడే యిలాంటివేషాలేస్తా వేమిటోయ్.

ఆ.—దీల్లో వేషా లేమున్నాయి. నీవు మల్లే ఎప్పుడూ 'తిండి' 'తిండి' 'నౌఖరీ' 'డబ్బు' అంటూ ప్రపంచంలో యితరసరదాలని మరిచిపోటం నా మతంకాదు.

అ:—నీతో యింకా వున్నానంటే నాతత్వం కూడా ఫిరాయించేటట్టుగా వుంది. వెడతా నేను ఆ కంపెనీలో చేరేస్తాను.

ఆ:—రక్షించావన్నమాట. యెలాగూ వెడుతున్నావు కనక ఆఖరుసారి యిద్దరం టీ త్రాగుదాం నడు. గదికి తాళం వెయ్యి.

*

యీ సమయం తప్పితే ఆ వుత్తరధ్రువం దక్షిణ ధ్రువంలాంటి వ్యక్తులను చూట్టం పడదేమోనని వాళ్లు వచ్చేదార్లో నిలబడ్డాను బయటికివచ్చి.

ఒకాయన ఖద్దరుసిల్కు లాల్చి, తెల్లటిఖండువా వలెవాటూ, గ్లాస్కో పంచి అంగ్రాకట్టు, ఆయని ప్రక్కని ఒక గూడకట్టు, పొట్టి కోటూ కొంచెం మాసిన గెడ్డం...గోచరించారు.

మనం పెట్టిన అ-ఆ పేర్లు 'అ' అరవఆయనికి 'ఆ' ఆంధ్రవ్యక్తికి సరిపోయిందిరా సరిగ్గా అనుకొని తృప్తిపడుతూ, అసలు మొదట్లో మాత్రం వీళ్లిదరికీ స్నేహం యెలా కుదిరిందా అని యోచిస్తూ వాళ్ల వెనకాలే నేనూ వెళ్లేను యింకో డోస్ టీ పోసుకొద్దామని—




ఒకప్పుడు ఉబ్బసపు రోగిని, ఇపుడో- నవ్వుదును

ఉబ్బసము నిన్ను వదలకపోయినా, నీవు నిరాశ పడకు. బహుశా నీవు తప్పుడు మందులు తింటున్నావేమో—వేగం కుదుర్చును, తప్పక శాంతించును, మొదలైన తప్పు ప్రకటనలు చూసి. "శ్వాస-హారి" నే ఉబ్బస నివారణకు డాక్టర్లు నిర్ణయిస్తారు. ఇది కేవలం పైపై లక్షణాలను కాక మూలకారణం పైనే పనిచేసే సక్రమమైన చికిత్స. మొట్టమొదటి మోతాదు తగిలేటప్పటికి, గొంతుకలో గుఱక, ఊపిరి ఆడకపోవడం మాయమవుతుంది. నీవు నిశ్చలంగా నిద్రిస్తావు; బాగా తిని అరిగించుకుంటావు. క్రమంగా, పోయిన ఆరోగ్యం కుదుటబడుతుంది. ఈలాగా నీ ఊపిరి తిత్తులకు మంచి బలం కలుగును, ఉబ్బస రోగము నిన్ను పూరిగా విడిచిపెట్టిపోవును. 3, 6, 12 ఔన్సుల సీసాలు రు. 3-0-0, రు. 5-8-0, రు. 10 ల ఖరీదుకు అందరు కెమిస్టుల వద్ద దొరుకును.

మద్రాసు స్టాకిస్టులు:—

మెసర్సు అమృత రత్నాకర ఫార్మసి,
గోవిందప్ప నాయక్ వీధి.

మెసర్సు శ్రీ క్రిష్ణన్ బ్రదర్సు,
తంబుచెట్టి వీధి.

తయారుచేసేవారు:

డాక్టర్ పురోహిత్
ఫార్మసీ;
కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI